ప్రజాశక్తి
మంగళవారం 12 మార్చి 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



మాట్లాడుతున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి

'కూటమి' నేతలతో
మాగుంట కీలక భేటీ

- వైసిపితో ముగిసిన ఐదేళ్ల రాజకీయ బంధం
- తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమని ప్రకటన
- తన కుమారుడు ఎంపీగా పోటీ చేస్తారని వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి తెలుగుదేశం, జనసేన జిల్లా నేతలతో సోమవారంనాడు కీలకభేటీ నిర్వహించారు. వైసిపికి రాజీనామా చేశాక కొద్దిరోజుల పాటు ఆయన జిల్లా రాజకీయాల్లో మౌనంగా ఉన్నారు. వైసిపితో ఐదేళ్ల రాజకీయ సంబంధానికి తెరపడింది. తెలుగుదేశంలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు మాగుంట సోమవారం నాడు ఆ పార్టీ జిల్లా నేతల సమక్షంలో మీడియాకు వెల్లడించారు. తన కుటుంబంతో పాటు తన అభిమానులు, శ్రేయోభిలాషులు కూడా పార్టీలో చేరతారన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబుతో మాట్లాడాక ఎప్పుడనేది నిర్ణయం తీసుకుంటామన్నారు. వయస్సురీత్యా రాజకీయాల నుంచి రిటైర్ అవ్వాలనుకుంటున్నట్లు చెప్పిన మాగుంట తన కుమారుడు రాఘవరెడ్డిని ఎంపీగా పోటీ చేయిస్తామన్నారు. మాగుంట కుటుంబాన్ని ఎప్పటిలాగే దీవించాలని కోరారు. తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్ ▶ 2లో

అమ్మకానికి బ్యాక్‌లాగ్ పోస్టులు

- గ్రంథాలయ సంస్థలో పాలకుల నిర్వాకం
- రూ.లక్షల్లో బేరాలు పెట్టి అనుయాయులకు కట్టబెట్టే వ్యవహారం
- నోటిఫికేషన్ వచ్చేలోపు పోస్టుల భర్తీకి ఆర్డర్లు ఇచ్చేందుకు హడావుడి



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లా గ్రంథాలయ సంస్థలో బ్యాక్‌లాగ్ పోస్టులను దాని పాలకులే అమ్మకానికి పెట్టారనే విమర్శలు పెద్దఎత్తున వస్తున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతున్న నేపథ్యంలో ఇప్పుడైతే ఎవరూ పట్టించుకోరనే భావనతో ఈ కుట్రకు తెరలేపారనే చర్చ సాగుతోంది. సరైన అభ్యర్థులు అందుబాటులో లేనప్పుడు సంబంధిత పోస్టులు భర్తీ కాకుండా మిగిలిపోతాయి. ఇవి ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వాటిని బ్యాక్‌లాగ్ కిందపెట్టి మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చి భర్తీకి చర్యలు తీసుకుంటారు. ఇవన్నీ అన్ని శాఖల్లో జరిగేవే.. అయితే వీటికి ఎటువంటి ఇంటర్వ్యూలు గానీ, రాత పరీక్షలు గానీ ఉండవు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులుగా తేల్చి పోస్టింగు ఆర్డర్లు ఇస్తారు. ఈ ప్రక్రియలోనే అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. అనేక శాఖల్లో గతంలోనూ ఇలాంటి వ్యవహారాలే నడిచాయి. ఇప్పుడు గ్రంథాలయ సంస్థలో జరుగుతున్నాయి. లైబ్రేరియన్ పోస్టులు-2, అటెండర్లు పోస్టులు-2, వాచ్‌మెన్ పోస్టులు-2 బ్యాక్‌లాగ్‌లో ఉన్నాయి. వీటి భర్తీ కోసం 2023 మార్చిలో నోటిఫికేషన్ వేశారు. 1017 దరఖాస్తులు అందాయి. ఇప్పటిదాకా వాటిని భర్తీచేయకుండా ఉంచారు. ఇప్పుడు ఎన్నికల సమయం కావడంతో పాలకులు, అధికారులు కలిసి కుమ్మక్కయ్యారు. ఇందులో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, సెక్రటరీ కలిసి తెరచాటున కీలకపాత్ర పోషిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వీటిని ఏదోరకంగా తమ అనుయాయులకు కట్టబెట్టేందుకు పన్నాగం పన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరు డబ్బులు ఇచ్చేవాళ్లను ఎంపిక చేసుకొని వారితో బేరసారాలు పెట్టుకున్నట్లు వినికిడి. రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు ఒప్పందాలు చేసుకొని కట్టబెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రేపోమాపో ఆర్డర్లు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం. అర్హులైన వారిని ఏదో కుంటిసాకులతో పక్కన పెట్టేశారని తెలిసింది. ఈ వ్యవహారం గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల్లోనూ చర్చగా మారింది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కూడా భర్తీ వ్యవహారం పారదర్శకంగా లేదని ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

ఎన్నికల బాండ్ల పథకం
రాజ్యాంగ విరుద్ధం

- ఎస్‌బిఐ బాండ్ల వివరాలు ప్రకటించాలి
- సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి
- సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలు



ఒంగోలులో ఎస్‌బిఐ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని, ఎస్‌బిఐ ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. సిపిఎం పొలిట్‌బ్యూరో పిలుపు మేరకు సోమవారం ఎస్‌బిఐ ఒంగోలు టౌన్ బ్రాంచి వద్ద సిపిఎం నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమైనదని, ఏకపక్షంగా ఉందని పేర్కొంటూ భారత అత్యున్నత న్యాయస్థానం ఆ పథకాన్ని రద్దు చేసిందన్నారు. రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేసేందుకే బిజెపి ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని రూపొందించిందని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు మోడీ ప్రభుత్వానికి రుచించదన్నారు. ఈ తీర్పు అమలును దెబ్బ తీసేందుకు ఎస్‌బిఐ ద్వారా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. 2019 ఏప్రిల్ నుండి కొనుగోలు చేసిన ఎన్నికల బాండ్ల వివరాలన్నింటినీ తప్పనిసరిగా బహిర్గతం చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించిందన్నారు. బాండ్లను కొనుగోలు చేసిన వివరాలు, కొనుగోలు చేసిన వ్యక్తి పేరు, బాండ్ల విలువ వంటి వివరాలను అందచేయాలని కోరిందన్నారు. ఇందుకు ఈ నెల ఆరు లోపు ఎన్నికల కమిషన్‌కు సంబంధిత వివరాలను అందచేయాలని ఎన్నికల బాండ్ల లావాదేవీలకు సంబంధించిన ఏకైక సంస్థ ఎస్‌బిఐని సుప్రీం కోర్టు ఆదేశించిందన్నారు. ఆ తర్వాత ▶ 2లో



బాపట్లలో ఎస్‌బిఐ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

బాపట్ల అడిషనల్ ఎస్పీగా వితలేస్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీగా టి.పి.వితలేస్వర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ ఏసీబీ విభాగంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీగా బదిలీపై వచ్చారు. ఎస్పీ వకుల్‌జిందాల్‌ను ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.



ఏఎస్పీ వితలేస్వర్



మేయర్ సుజాతతో మాట్లాడుతున్న మురళీకృష్ణ కుటుంబసభ్యులు

మురళీకృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలి

- జిజిహెచ్ వద్ద యూనియన్ ధర్నా
- మేయర్, కలెక్టర్‌కి వినతిపత్రాలు అందజేత

▶ 5లో

ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఆ వివరాలన్నింటినీ ఈ నెల 13 లోపు ఎన్నికల కమిషన్‌కు వెల్లడించాలని కోరిందన్నారు. ఈ ఎన్నికల బాండ్ల లావాదేవీలకు సంబంధించిన వివరాలను వెల్లడించడానికి మరికొంత సమయం కావాలంటూ ఎస్‌బిఐ ఈ నెల నాలుగున సుప్రీంను ఆశ్రయించి జూన్ 30 వరకు గడువు కావాలని కోరిందన్నారు. చెప్పిన పని పూర్తి చేయాలంటే ఎస్‌బిఐకి సుప్రీంకోర్టు ఇచ్చిన 21 రోజుల గడువుకు బదులుగా మరో 116 రోజులు కావాలని పేర్కొందన్నారు. లోక్‌సభ ఎన్నికలయ్యే వరకు ప్రజలు ఎన్నికల బాండ్ల వివరాలను తెలుసుకోకుండా చేయాలన్నదే ఉద్దేశమన్నారు. ప్రజలందరూ మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే బిజెపి విధానాలను నిరసించాలని రాబోవు ఎన్నికలలో బిజెపిని, మిత్రపక్షాలను, చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించఢానికి గడువు కావాలని ఎస్‌బిఐ చేసిన విజ్ఞప్తిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయని, ఎస్‌బిఐ కార్యకలాపాలన్ని డిజిటల్ రూపంలో ఉంటాయని ఆ సమాచారం చెప్పటానికి 21 రోజులు సరిపోవా? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, యం.రమేష్, జిల్లా కమిటీ సభ్యులు, నగర నాయకులు పాల్గొన్నారు.

బాపట్ల: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల బాండ్ల వివరాలను వెంటనే ప్రకటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి. రమాదేవి, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో బాపట్ల స్టేట్ బ్యాంక్ ప్రధాన శాఖ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో మాట్లాడారు. అత్యంత నమ్మకంగా ఆర్థిక లావాదేవీలు జరిపే సంస్థగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మోడీ ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలకు సాగిలపడటం యావత్ భారత దేశ ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయటమేనన్నారు. ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ ఆదేశాలను తుంగలో తొక్కి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మోడీ రాజకీయ ప్రయోజనాలకు వత్తాసు పలుకుతోందన్నారు. ఎన్నికలు అయిపోయాక ప్రకటిస్తామని సుప్రీంకోర్టుకు తెలపడం మోడీ రాజకీయ ప్రయోజనాల కోసమేనన్నారు. దీని వెనక మోడీ రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు. అదేవిధంగా అంబానీ, ఆదానీలకు దేశ సహజ సంపదను మోడీ దోచిపెడుతున్నారన్నారు. ఆనాడు విదేశీయులు దేశాన్ని దోచుకుంటే, ఈనాడు అదానీ, అంబానీలు ఎస్‌బిఐ బాండ్ల రూపంలో దేశాన్ని దోచుకుంటున్నారన్నారు. ఎస్‌బిఐలో భద్రత లేని పరిస్థితి దాపురించిందన్నారు. బ్యాంకు దివాలా తీస్తే ఎంత మొత్తంలో డిపాజిట్లు చేసినా ఒక లక్షకు మించి చెల్లించే పరిస్థితి లేదని మోడీ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. ఎన్నికల బాండ్ల విషయంలో ఎస్‌బిఐ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ రాజీనామా స్థానంలో మోడీ ఒక మంత్రిని పెట్టుకొని ఎన్నికల్లో ఎవరికి ఓటు వేసినా బిజెపికే చేరే విధంగా ప్రజాస్వామ్యాన్ని అపహస్యం పాలు చేస్తున్నారన్నారు. మోడీ చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బాబూరావు, సిహెచ్.మజుందార్, పార్టీ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై.భాస్కరరావు, కె.నాగేశ్వరరావు, శరత్, సుభాషిణి పాల్గొన్నారు.

ఎంపిటిసి రాధాకృష్ణ ఆధ్వర్యంలో..

30 ట్యాంకర్ల మంచినీటి సరఫరా

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువులో ప్రతిరోజూ 30 ట్యాంకర్లు మంచినీటిని ప్రజలకు ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు పుల్లలచెరువు ఎంపిటిసి-1 మేడికొండ రాధాకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎక్కడైనా మంచినీటి ఇబ్బంది కలిగినా తమకు తెలపాలన్నారు. జూన్ నెల వరకు ప్రతిరోజూ 30 ట్యాంకర్లు చొప్పున నీటిని ప్రజలకు సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. తనతో పాటు గ్రామ సర్పంచ్ బడిపాటి ఓబులు, మేడికొండ లక్ష్మణ్‌ల సహకారంతో ప్రజలకు ఉచితంగా మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

సామాన్యుడికి మెరుగైన వైద్యమే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీపీ అమూల్య

ప్రజాశక్తి-కొమరోలు

ప్రతి సామాన్యుడికి వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, సిఎం జగనన్న ఉద్దేశమని రాజుపాలెం పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్, ఎంపీపీ కామూరి అమూల్య తెలిపారు. కొమరోలు మండలంలోని రాజుపాలెం ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఈరోజు వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ అమూల్య మాట్లాడుతూ రోగులకు ప్రభుత్వ వైద్యశాలల్లో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను చేపట్టి, కార్పొరేట్ స్థాయిలో వైద్య పరీక్షలు చేయిస్తూ, వైద్యాన్ని అందిస్తున్నారని తెలిపారు. రోగులు వైద్యశాలలో నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎంపీపీ అమూల్య ఎంపీపీ నిధుల నుంచి బోరు, మోటారును మంజూరు చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు, వైద్యాధికారి డాక్టర్ భాను తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన



నిర్మాణంలో ఉన్న రహదారిని పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-పొదిలి

ప్రముఖ పుణ్యక్షేత్రమైన పృథులగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి తారు రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్, వైసీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు, కుప్పం ప్రసాద్, జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి సోమవారం పరిశీలించారు. మర్రిపూడి నుంచి పృథులగిరి కొండ మెట్ల వరకు, అక్కడి నుంచి పక్క మార్గం గుండా యానాది కాలనీ వరకు 10.950 కిలోమీటర్ల పొడవున 8 కోట్ల 50 లక్షల ఆర్‌డిఎఫ్ నిధులతో రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ నెలలో 23న జరిగే పృథులగిరి లక్ష్మీ నరసింహ స్వామి తిరుణాల నాటికి రోడ్డు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ మధు తెలిపారు. ముందుగా లక్ష్మీ నరసింహస్వామివార్లను కుప్పం ప్రసాద్, వాకా వెంకటరెడ్డి తదితరులు దర్శించుకోగా నారాయణ మారుతి ఆచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కుప్పం చిన్న కొల్లారావు, భార్గవ్ కన్స్ట్రక్షన్ చైర్మన్ మధు, మర్రిపూడి సర్పంచ్ కదిరి భాస్కరరావు, దేవస్థానం ఈవో శ్రీనివాసరావు, వైసిపి యువ నాయకులు ఇనుకొల్లు మాదిరెడ్డి, ప్రముఖ రియల్ వ్యాపారి వేంపాటి పోలిరెడ్డి, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు మాచేపల్లి నాగయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదుమూడి రవి ప్రసాద్, నరసింహస్వామి దేవస్థానం కమిటీ మెంబర్ బరువూరు శాస్త్ర పంతులు తదితరులు పాల్గొన్నారు.

వడియరాజుల ఆత్మీయ సమావేశం



ఎరిక్షన్‌బాబును సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం మండలంలోని మేడపి గ్రామంలో వడియరాజుల సంఘం భవనంలో సోమవారం వడియరాజులతో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వడియరాజులకు వైసీపీ ప్రభుత్వం చేసింది శూన్యమన్నారు. టిడిపి ప్రభుత్వంలో వారి అభివృద్ధికి కృషి చేసిందన్నారు. తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఎరిక్షన్‌బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ వలరాజు, గుమ్మా గంగరాజుతో పాటు వడయరాజులు పాల్గొన్నారు.

'మాగుంట' కీలక భేటీ

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ మాగుంట శ్రీనివాసులరెడ్డి పార్టీలోకి రావడం సంతోషమన్నారు. గతంలో ఆయన పార్టీ నుంచి పోటీచేసి ఓడిపోయినప్పటికీ ఎమ్మెల్సీ ఇవ్వడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. మాగుంట కుటుంబాన్ని పార్టీ నేతలు అందరూ సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. అంతకుముందు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అభ్యర్థులు, ఇన్‌ఛార్జిలు, జనసేన నేతలు మాగుంటతో భేటీ అయ్యారు. మాగుంట ఆహ్వానం మేరకు అల్పాహార విందుకు వచ్చారు. అనంతరం మాగుంట తన నిర్ణయాన్ని వారితో చర్చించారు. పార్టీలో చేరే తేదీలు, ఇతర విషయాలపై జిల్లా నేతల మధ్య చర్చ నడిచింది. అనంతరం మాగుంట కీలకప్రకటన చేశారు. భేటీలో ఎంపీ తనయుడు రాఘవరెడ్డి, తెలుగుదేశం ఇన్‌ఛార్జిలు ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, గూడూరి ఎరిక్షన్‌బాబు, బిఎన్.విజయ్‌కుమార్, గోరంట్ల రవికుమార్, దామచర్ల సత్య, జనసేన అధ్యక్షుడు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఆశ్రమానికి సామగ్రి అందజేస్తున్న సంస్థ సభ్యులు

అనాథాశ్రమానికి చేయూత

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని పిఆర్ కాలనీలో సంజీవని అనాథాశ్రమానికి ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పవిత్రమైన రంజాన్ పండుగ పురస్కరించుకుని ఎయిర్ కూలర్, ఆశ్రమానికి అవసరమైన వంట పాత్రలు మొత్తంగా పది వేల రూపాయల సామాన్లు ఆశ్రమ నిర్వాహకులు రాజశేఖర్‌కు అందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు నంద్యాల ఖాసీంవలి (టీచర్) మాట్లాడుతూ తమ సంస్థ అనాథలకు, దిక్కులేని వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఆశ్రమానికి చేయూతనందించిన ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థకు సంజీవని ఆశ్రమ నిర్వాహకులు రాజశేఖర్ ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల ఖాదర్ బాషా, కరిష్మా, కాసింబీ, బాబాఖాదర్, దూదేకుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



పరీక్ష సామగ్రి అందజేస్తున్న సుధీర్ బాబు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరిలోని ఎపి మోడల్ స్కూల్ మరియు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్నేహస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుధీర్ బాబు, ఫౌండేషన్ సభ్యులు పరీక్షా సామగ్రి ప్యాడ్స్, పెన్నులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వివి.రమణయ్య, ఎస్ఎంసి చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావు మాట్లాడుతూ స్నేహ ఫౌండేషన్ విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినంద నీయమన్నారు. విద్యార్థులు దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలన్నారు. స్నేహస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడుసుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని చిన్నతనం నుంచి అలవర్చుకోవాలని సూచించారు. ఆపదలో ఉన్నవారికి సాయం చేసి ఆదుకునేలా అలవర్చుకోవాలని పేర్కొన్నారు. కష్టపడి చదివి పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సొంత ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా సుధీర్ బాబును ప్రిన్సిపల్ రమణయ్య, ఎస్ఎంసి చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎపి మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ కిషోర్, ఉపాధ్యాయులు కె.రత్నరాజు, నారాయణ, వెంకటేశ్వర్లు, రమేష్, వకులాదేవి, రుక్సానా, రమ్య గీతా, అనిత, స్రవంతి, స్నేహ హస్తం ఫౌండేషన్ సభ్యులు అక్బర్ వలీ, వెంకటేశ్వర్లు, భాస్కర్, బేబీ రాజ్ పాల్గొన్నారు.

ఆంగ్లభాషపై పట్టు సాధించాలి



బహుమతులు అందజేస్తున్న ఎంఇఒ ప్రసాదరావు

ప్రజాశక్తి-సిఎస్‌పురం

విద్యార్థులు ఆంగ్ల భాషపై మంచి పట్టు సాధించాలని ఎంఇఒ ప్రసాదరావు తెలిపారు. మండల పరిధిలోని చెన్నపునాయునివల్లి ఎంపియుపి పాఠశాలలో స్పెల్ బి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులకు ఆంగ్లభాషపై పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు.కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. స్పెల్ బి కార్యక్రమంలో మండల పరిధిలోని 12 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులను మూడు విభాగాలు విభజించి ఇంగ్లీష్ పదాలను పరీక్షించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి తిమ్మరాజుపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు సాధించారు. రెండో బహుమతి ఎంపియుపి చిన్నప్ప నాయనపల్లి విద్యార్థులు, తృతీయ బహుమతి ఎంపియుపి గుంత చన్నంపల్లి పాఠశాల విద్యార్థులు సాధించారు. విజేతలకు గ్రామానికి చెందిన స్టాఫ్‌వేర్ ఇంజినీరు యనమల నాగరాజు తన సొంత నిధులతో బహుమతులు అందజశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ చాంద్‌బాషా, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ షేక్ గౌస్, ఎస్ఎంసి చైర్మన్ ఎస్‌కె.రజాక్, సర్పంచి యనమల పెదసుబ్బయ్య, ఉపాధ్యాయులు ఎల్.ఆంథోని, జె.వెంకట్రావు, షేక్‌పాదుషా, సిఆర్‌పి డివి.నారాయణ పాల్గొన్నారు.



గాయపడిన రాయపాటి అరుణ

అరుణపై దాడి
- జనసేనలో బయటపడిన గ్రూపుల పోరు

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

జనసేన నాయకురాలు అరుణపై అదే పార్టీకి చెందిన కొందరు దాడికి పాల్పడ్డారు. దీంతో అరుణకు గాయాలయ్యాయి. ఆమె వైద్యశాలలో చికిత్స పొందుతుంది. అందిన వివరాలు... మండల కేంద్రమైన నాగులుప్పలపాడులో ఆదివారం రాత్రి జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కారక్రమంలో జనసేన పార్టీ మహిళా నాయకురాలు రాయపాటి అరుణ పాల్గొంది. ప్రారంభోత్సవం అనంతరం ఆమె ఇంటికి వెళు తుండగా అదే పార్టీకి చెందిన కొందరు ఆమెపై దాడికి పాల్పడ్డారు. దీంతో అరుణతో పాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ మేరకు అరుణ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అరుణ ఫిర్యాదు మేరకు చలపతి రాంబాబు , షాకు, మరో ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బ్రహ్మానాయుడు తెలిపారు.

పొగాకు బ్యారన్ దగ్ధం

ప్రజాశక్తి-టంగుటూరు

క్యూరింగ్ జరుగుతున్న సమయంలో పొగాకు అల్లుడు కర్ర మొద్దుగొట్టంపై పడటంతో మంటలు చెలరేగి ఓ పొగాకు బ్యారన్ దగ్ధమైంది. ఈ ఘటన మండల పరిధిలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. గ్రామానికి రాధ కు సంబంధించిన బ్యారన్ లో పొగాకు క్యూరింగ్ జరుగుతుంది. అదే సమయంలో సమయంలో పొగాకు అల్లుడు కర్ర జారి మొద్దు గొట్టంపై పడింది. దీంతో మంటలు చెలరేగడంతో బ్యారెన్ దగ్ధమైంది. పొగాకు కాలి బూడిద అయ్యింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు. అప్పటికే బ్యారన్‌లోని పొగాకు మొత్తం కాలి బూడిద అయ్యింది. ఈ ప్రమాదంలో రూ.2.83 లక్షల ఆస్థి నష్టం సంభవించినట్లు అగ్నిమాపక అధికారులు అంచనా వేశారు. ఘటనా స్థలాన్ని ఇన్‌ఛార్జి గ్రామ రెవెన్యూ అధికారి టి. కుముద్ బెన్ జోషి పరిశీలించారు. బాధితులో మాట్లాడి నష్టం వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.సుబ్బాయమ్మ, లీడింగ్ ఫైర్‌మెన్ బి.పాల్, అగ్నిమాపక శాఖ సిబ్బంది డి.వెంకటేశ్వర్లు, పి.ఏసోబు, సి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరిలోని ఎపి మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశం కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ వివి.రమణయ్య తెలియజేశారు. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈనెల 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసిన నమూనా దరఖాస్తును పాఠశాలలో అందజేయాలన్నారు. ఏప్రిల్ 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షలో చూపిన ప్రతిభ, రిజర్వేషన్ల ప్రకారం 6వ తరగతిలో ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వివరాలకు 9492274832, 9492490778, 8309275691, 9640116080, 8688631854 సెల్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

నారాయణస్వామి హుండీ ఆదాయం రూ.23,92,457

ప్రజాశక్తి-సిఎస్.పురం

మహాశివరాత్రి సందర్భంగా మిట్టపాలెం నారాయణస్వామి హుండీ ఆదాయం రూ.23,92,457 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. నారాయణస్వామి ఆలయంలో దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో సోమవారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు. హుండీ ద్వారా రూ.13,64,996, టికెట్లు అమ్మకం ద్వారా రూ.1,98,160, లడ్డూ ప్రసాదాల అమ్మకం ద్వారా రూ.2,05,800, అన్నదానానికి విరాళాల రూపంలో రూ.3,43,267, ఆలయ మహాప్రాకార నిర్మాణానికి రూ.84,598 రూపాయలు, ఉభయ దాతల ద్వారా విరాళాలు రూ.1,80,696 రూపాయలు, కళ్యాణ చదివింపుల ద్వారా రూ.14,940 వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్నఆదినారాయణ, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ బి.రమేష్, వెంకట్రావు, మూడుమాల నారాయణరెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-పొన్నలూరు

మండల పరిధిలోని చౌటపాలెం గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు సోమవారం టిడిపిలో చేరారు. స్థానిక టిడిపి నాయకులు ఉన్నం శ్రీను, పాతురి కోటయ్య ఆధ్వర్యంలో నన్నం చెన్న కేశవులు మరో 10 కుటుంబాల వారు టిడిపిలో చేశారు. వారికి ఎమ్మెల్యే డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చౌటపాలెం గ్రామంలోని ప్రతి వ్యక్తితో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్ణా కోటిరెడ్డి, గుమ్మళ్ల వెంకట్రావు, అనుమోలు రాజా రమేష్, మండవ మురళి, ఉన్నం బసవయ్య, నన్నం చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇవిఎంల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో ఓటర్లకు ఇవిఎంల వినియోగంపై సోమవారం అవగాహన కల్పించారు. గ్రామంలో 239,234 పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 89మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఓటర్లు ఓటు వేసి గుర్తుపై పడుతుందో లేదోనని అధికారులు ప్రత్యక్షంగా చూపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వెంకటేశ్వర్లు , మండలపరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ విజయభాస్కర్ ,కానిస్టేబుల్ లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

ప్రమోషన్లు ఇవ్వాలని అంగన్‌వాడీల దీక్ష



రిలే నిరాహార దీక్షలను ప్రారంభిస్తున్న ఉబ్బా ఆదిలక్ష్మి

ప్రజాశక్తి -మద్దిపాడు

రాజకీయ ఒత్తిళ్లతోనే అంగన్‌వాడీలకు ప్రమోషన్లు ఇవ్వడం లేదని సిఐటియు నాయకులు ఆరోపించారు. అంగన్‌వాడీలకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరుతూ మండల కేంద్రమైన మద్దిపాడులో సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి మాట్లాడుతూ సంతనూతలపాడు మండలం గుమ్మనంపాడు పంచాయతీ పరిధిలోని బొడ్డపాటి వారి పాలెంలో గత పదేళ్లుగా గంగవరపు గోవిందమ్మ అంగన్‌వాడీ ఆయాగా విధులు నిర్వహిస్తుందన్నారు. అక్కడ పనిచేసే అంగన్‌వాడీ కార్యకర్త రిటైర్డు అయి అయ్యి ఐదేళ్లు అయిందన్నారు. ఆమె స్థానంలో హెల్పర్ గా పనిచేసే వారికి అంగన్‌వాడీ కార్యకర్తగా ప్రమోషన్స్ ఇవ్వాలని జీవో ఉందన్నారు. ఆ జీవో అమలు కావడం లేదన్నారు. గోవిందమ్మకు ప్రమోషన్ ఇవ్వాలని ఐదేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో కోర్టు జీవో ప్రకారం ప్రమోషన్ ఇవ్వాలని పర్మిషన్ ఇచ్చినట్లు తెలిపారు. అయితే రాజకీయ ఒత్తిళ్లు నేపథ్యంలో సిడిపిఒ ప్రమోషన్ లెటర్ ఇవ్వడం లేదన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మద్దిపాడు ప్రాజెక్టు కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రమోషన్స్ ఇచ్చే వరకూ నిరాహార దీక్షలు ఆపేది లేదని స్పష్టం చేశారు. నిరసన తెలిపిన వారిలో అంగన్‌వాడీ ఆయా గోవిందమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి : దద్దాల



ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి -కనిగిరి

పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్న వైసిపి కనిగిరి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి తెలిపారు. కనిగిరి మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ రామలబోయిన ప్రశాంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు, వైసిపి నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి దద్దాల నారాయణను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేవకి సత్యవతి, ఎఎంసి మాజీ చైర్మన్ సరితా రెడ్డి, దేవరాజు, కోఆప్షన్ సభ్యులు అబ్రహం లింకన్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీటి కోసం రైతన్నల ఎదురుచూపు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం సాగునీరు విడుదల చేయటం సాధ్యం కాదని ముందే చెప్పినప్పటికీ ఎంతో కొంత త్రాగునీటికైనా విడుదల కాక తప్పదని తద్వారా ఆరుతడిని పెట్టుకొవచ్చని భావించి సాగుచేసిన జొన్న, మొక్కజొన్న పంటలకు ప్రస్తుతం నీటి కొరత ఏర్పడింది. ఈ ఏడాది రబి సీజన్ ప్రారంభం నాటి నుండి ఇప్పటి వరకు గత నెల రోజుల క్రితం ఒకసారి మాత్రమే కాలువలకు నీటిని విడుదల చేశారు. ఆ నీటితో కాలువ సమీపంలో సాగుచేసిన జొన్న, మొక్కజొన్న పంటలకు రైతులు ఆయిల్ ఇంజన్ల ద్వారా కొంతమేర కష్టమైన ఒక తడి నీటిని అందించుకోగలిగారు. ప్రస్తుతం జొన్న, మొక్కజొన్న కంకి, కండే దశలో ఉండగా ప్రస్తుతం వేసవి కాలాన్ని తలపిస్తున్న రీతిలో ఎండలు కాయడంతో పంట భూములు బీటలు వారి పైరు ఎండి పోతుందని రైతులు వాపోతున్నారు. మార్చి నెల్లో మహాశివ రాత్రి నాటికి ఎంతో కొంత కాలువలకు నీరు విడుదల వుతుందని ఆశించారు. ఆ నీటితో మరోసారి పైరుకు ఆరుతడిన అందిస్తే పెట్టిన ఖర్చులతో నైనా బయట పడవచ్చని భావించిన రైతాంగానికి నిరాశ ఎదురైంది.



నీరు లేక ఎండిపోతున్న మొక్కజొన్న పంట

రోజు రోజుకు ముదురుతున్న ఎండల ప్రభావానికి జొన్న, మొక్కజొన్న పంట తీవ్రంగా ఎండిపోతూ రైతులను కలవరానికి గురిచేస్తుంది. ప్రతి ఏటా రబీ సీజన్లో సాగునీటి రూపంలో కాకపోయినా త్రాగునీటి కొరకైనా కాలువలకు నీరు విడుదలవుతూ ఉండేది. అదే పరిస్థితి ఈ ఏడాది కూడా కొనసాగుతుందని భావించి అరకొరగా సాగుచేసిన జొన్న, మొక్కజొన్న పంట ప్రస్తుతం నీటి విడుదల లేకపోవడంతో ఎండిపోతూ రైతులను తీవ్ర నష్టాలకు గురి చేసే పరిస్థితి దాపురించింది. కళ్ళముందే పైరు కంకి, కండే దశకు చేరుకొని ఎండిపోతుంటే ఇప్పటి వరకు పెట్టిన పెట్టుబడి కళ్ళముందే ఎండిపోవుతుందని రైతులు బావురు మంటున్నారు.

ఆశ జనకంగా అపరాల ధరలు

ఈ ఏడది రబీ సీజన్లో రైతులు సాగుచేసిన మినుము, పెసర పంటకు గిట్టుబాటు ధర కొంతమేర రైతులకు వూరట కలిగిస్తుంది. బయట మార్కెట్లో మినుములు క్వింట రూ.9వేలకుపైగా ఉండగా పెసర రూ.8వేల వరకు ధర పలుకుతుంది. దీనివలన ఈ ఏడాది అపరలు సాగు చేసిన రైతులకు కొంత ఊరట లభించినట్లు అవుతుందని రైతుల పేర్కొంటున్నారు. కాగా జొన్న, మొక్కజొన్న పంటకు కూడా కొంతమేర ధరలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ ప్రస్తుత వాతావరణ పరిస్థితి, నీటి ఎద్దడి కారణంగా జొన్న పంట సాగు చేసిన రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం కనిపిస్తుందని రైతులు వాపోతున్నారు. అపరలు సాగు చేసుకున్న కొంతమేర నష్టాల నుండి బయటపడే పరిస్థితి ఉండేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కాలువలకు కొంతమేరైనా నీటిని విడుదల చేస్తే నోటికాడికి వచ్చిన పంటలను కాపాడుకోగలమని రైతులు కోరుతున్నారు.

వేతనాలు అందక సిబ్బంది అవస్థలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రకృతి వ్యవసాయ శాఖలో పనిచేసే సిబ్బందికి గత 14 నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది జనవరి వరకు ప్రభుత్వం ఈ శాఖలో పనిచేసే సిబ్బందికి వేతనాలు అందజేసిందని అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని వాపోతున్నారు. డ్వాక్రా యానిమేటర్లు, ఐకెపి సిబ్బంది సమన్వయంతో ప్రకృతి వ్యవసాయంలో రైతులకు రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకం లేని నాణ్యమైన పంట ఉత్పత్తులను పండించుకునేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ శాఖ ద్వారా వివిధ రకాల ఆకులు, అలములతో తయారు చేసుకునే కషాయాలతో పైర్లకు వినియోగిస్తే అధిక దిగుబడులు పొందటమే కాక రైతులకు వ్యవసాయ ఖర్చులు తగ్గుతాయని వివరిస్తున్నారు. తద్వారా ఆరోగ్యవంతమైన పంట ఉత్పత్తులను పొందవచ్చని సూచిస్తున్నారు. తాము చేస్తున్న కృషికి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి కొంత గ్రాంటు విడుదల చేస్తుండగా దానితోపాటు రాష్ట్ర ప్రభుత్వం కొంత కలిపి పనిచేసే తమకు వేతనాలు అందిస్తూ ఉంటారని వివరిస్తున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే



కూరగాయలు విక్రయిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

నిధులను రాష్ట్ర ప్రభుత్వం సొంత ప్రయోజనాలకు వాడుకుని తమకు వచ్చే అరకొర వేతనాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నేడు ఈ శాఖలో పనిచేసే లక్షలాది మంది రోడ్డున పడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఆర్పీల దగ్గర నుండి ఎంటిల వరకు వివిధ విభాగాల్లో ప్రతి మండలానికి 25నుంచి 30మంది వరకు ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేతనాలు అందక అవస్థలు పడుతున్నారు. వివిధ స్థాయిల్లో పని చసే సిబ్బందికి నెలకు రూ.9వేల నుండి రూ.25వేల వరకు వేతనం అందాల్సి ఉందని చెబుతున్నారు. ఈ పని తప్ప మరో పనికి వెళ్లే అవకాశం లేకపవడంతో దీనిపైన ఆధారపడి జీవిస్తున్న అనేక మంది 14నెలలుగా వేతనాలు అందించకపోతే ఏ విధంగా బ్రతకాలంటూ వాపోతున్నారు. ప్రభుత్వం ఎప్పటికైనా స్పందించి తమ వేతనాలు విడుదల చేయాలని కోరుతున్నారు. లేకపోతే పని చేస్తున్న సిబ్బంది ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

ఆరోగ్య వంతమైన ఉత్పత్తులు

ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మోడల్ ఫార్మేషన్ ద్వారా పండించిన కూరగాయలు ఎంతో ఆరోగ్యకరంగా ఉంటాయని ఎంపీ బాల తెలిపారు. మండలంలోని ఆయా యూనిట్ల పరిధిలో సాగు చేసి పండిస్తున్న కూరగాయల విక్రయ కేంద్రాలు సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎరువులు, పురుగు మందులు వాడకుండా కషాయాలు, పశువుల మూత్రంతో తయారు చేసుకునే జీవామృతం, ఘనజీవామృతం వంటి వాటితో కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఇలాంటి ఉత్పత్తులు ప్రజారోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు కవాతు



పోలీసు కవాతులో డిఎస్‌పి మురళీకృష్ణ



బాపట్ల పట్టణంలో పోలీసుల కవాతు

ప్రజాశక్తి - రేపల్లె

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా వేసుకో వాలని డీఎస్పీ మురళీకృష్ణ అన్నారు. స్థానిక బస్టాండ్ వద్ద నుండి రింగ్ రోడ్ వరకు పోలీసు బలగాలతో సోమవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా దళాల పహారా పెంచా మని తెలిపారు. పెనుముడి వద్ద ప్రత్యేక పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యం లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టామని అన్నారు. పోలీసు లు భద్రత కల్పిస్తారనే బరోసా ప్రజల్లో కల్పించే ఉద్దేశంతోనే కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలకు అంతరా యం కల్పించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందుకు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని అన్నారు. పట్టణ సీఐ నజీర్ బేగ్, రూరల్ సీఐ మల్లికార్జునరావు, ఎస్ఐ హరిబాబు పాల్గొన్నారు.

బాపట్ల : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పట్టణ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన రహదారుల్లో పోలీసులు, కేంద్ర పోలీసు బలగాలతో సోమవారం కవాతు నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ నుండి డిఎంపల్లి వరకు పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు.

అద్దంకి : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు తామున్నామనే భరోసా ఇచ్చేందుకు ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, భవాని సెంటర్, గాంధీబొమ్మ సెంటర్, నార్రవారి పాలెం, గాజులపాలెం, రాంనగర్, బంగ్లా రోడ్డు ప్రాంతాల్లో సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు, పోలీసు అధికారులు సోమవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

వేటపాలెం : ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని చీరాల రూరల్ సిఐ నిమ్మగడ్డ సత్యనారాయణ సూచించారు. మండలంలోని పందిళ్ళపల్లి గ్రామంలో పోలీస్ కవాతు సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో వేటపాలెం, ఈపురుపాలెం ఎస్ఐలు జి సురేష్, ఎం శివకుమార్ పాల్గొన్నారు.



అద్దంకి పట్టణంలో పోలీసు బలగాల కవాతు



పందిళ్ళపల్లి గ్రామంలో పోలీస్ కవాతు



మాట్లాడుతున్న బత్తులు హనుమంతరావు

సమాజాభివృద్ధిలో మహిళలే కీలకం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

నేటి ఆధునిక సాంకేతిక యుగంలో అన్ని రంగాలలో మహిళలు దూసుకుపోతూ అన్నింటా మనమేనని నిరూపిస్తున్నారని మద్ది సత్యనారాయణ, జడ్పీ హై స్కూల్ హెచ్ఎం బండారు రూత్ మెర్సీ జాయ్ అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. హనుమంతరావు మాట్లాడు తూ సమాజం, కుటుంబ వ్యవస్థలో మహిళల నిర్వహణ బాధ్యత వర్ణించలేనిదని అన్నారు. సమాజం ముందుకె ళ్లటానికి మహిళలు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమినేని వారిపాలెంలో ఎన్ఎస్ఎస్ సేవలు

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పరిశుభ్రత

ప్రజాశక్తి - చెరుకుపల్లి

జాతీయ సేవా పథకంలో భాగంగా డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మార్చి 9నుండి 15వరకు ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 3.వ రోజు ఆరుంబాక పంచాయతీలోని ఏమినేని వారిపాలెం గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పచ్చదనం పరిశుభ్రత ద్వారా మొక్కలు నాటి, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ కేంద్రం నందు పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం 50మొక్కలు నాటారు. కావూరు ప్రభుత్వ పాఠశాల పరిసరాల్లో 150 మొక్కలు నాటి పరిసరాలు శుభ్రం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ ఇన్చార్జి డాక్టర్ జాన్ వెస్లీ, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు.



గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మోపిదేవి

ఆలయంలో గదులకు భూమిపూజ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలో వివి అభివృద్ధి పనలను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు ప్రారంభించారు. గుల్లపల్లిలోని నూకాల ఆలయంలో అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామంలో ఆర్‌బికె నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆరేపల్లిలో సచివాలయం, చెరుకుపల్లి, తుమ్మలపాలెం గ్రామాల్లో నిర్మించిన భవనాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. నాణ్యతగా పనులు చేయాలని ఆదేశించారు. సంక్షేమంతోపాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. సచివాలయం, ఆర్‌బికె, విలేజ్ హెల్త్ క్లినిక్‌లతో ప్రజల వద్దకే పాలన వచ్చినట్లు చెప్పారు. పనులకోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్న ప్రసాద్, జడ్పిటిసి మరివాడ వెంకట పావని ప్రసాద్, మాజీ ఎంపీపీ చెన్ను కోటేశ్వరరావు, వైసిపి మండల కన్వీనర్ పైనం ఏడుకొండలరెడ్డి, దొంతిబోయిన వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మురళీకృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలి

- జిజిహెచ్ వద్ద యూనియన్ ధర్నా
- మేయర్, కలెక్టర్‌కి వినతిపత్రాలు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సిఎం సిద్ధం సభలో జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన పారిశుధ్య కార్మికుడు పాలపర్తి మురళీకృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మున్సిపల్ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్, సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. మురళీకృష్ణ కుటుంబ బాధ్యత వైసిపి తీసుకోవాలని కోరుతూ పారిశుధ్య కార్మికులు విధులు బహిష్కరించి.. ఒంగోలు రిమ్స్ వద్ద సోమవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒంగోలు నగరపాలక సంస్థలో కోవిడ్ కార్మికునిగా గత ఐదేళ్ల నుండి పారిశుధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఆదివారం రాత్రి వైసిపి నిర్వహించిన సిద్ధం బహిరంగ సభకు వెళ్లిన మురళీకష్ణ అక్కడ జరిగిన తొక్కిసలాటలో మరణించారన్నారు. వాలంటీర్లు, కార్పొరేటర్లు మద్యం, డబ్బు వెదజల్లి ప్రజలను సమీకరించారని, ఏర్పాట్లు, నిర్వహణ సక్రమంగా చేయలేని ప్రభుత్వం అమాయకులైన ప్రాణాలను తీసుకుందని పేర్కొన్నారు. ఇది వైసిపి ప్రభుత్వ హత్యగా భావిస్తున్నామన్నారు. ఈ కుటుంబానికి నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం, పక్కా ఇల్లు ఏర్పాటు చేయటం వైసిపి ప్రభుత్వ బాధ్యతని తెలిపారు. అనంతరం ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని తనయుడు ప్రణీత్ రెడ్డి, మేయర్ గంగాడ సుజాత, కలెక్టర్ సమక్షంలో రూ.పది లక్షల రూపాయల నష్టపరిహారాన్ని అందజేశారు. మున్సిపాలిటీలో ఉద్యోగం, పక్కా ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి.కొండారెడ్డి. చీకటి శ్రీనివాసరావు, నగర నాయకులు టి.మహేష్, తంబి శ్రీనివాసరావు, ఎస్‌డి హుస్సేన్, సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.రమేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు.. మురళీకష్ణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి.. వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు కె.సామ్రాజ్యం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరావు, నాయకులు కె.గోపి, ఆర్.రాములు, టి.విజయ లక్ష్మీకాంతం, కె.బాలకష్ణ, కె.వెంకటేశ్వర్లు, ఎస్.శ్రీలక్ష్మి, ఎం.లక్ష్మి, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

పేదల సంక్షేమమే ధ్యేయం: బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే, వైసిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. దర్శి పట్టణంలోని 4, 5 వార్డుల పరిధిలోని క్రిస్టియన్‌పాలెంలో ఇంటింటికి శివన్న కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వారికి హారతులు పట్టారు. పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. దర్శి నియోజకవర్గంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బూచేపల్లి వెంకాయమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఇత్తడి దేవదానం, నాయకులు కొడవటి జాను, సామ్యూల్, సుశీల, ప్రతాప్, వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూసవెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోట్టే హరీష్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు డాక్టర్ ఎస్‌ఎం.బాష, కుమ్మిత అంజిరెడ్డి, స్థానికొమ్ము తిరుపతిరెడ్డి, నాయకులు చెన్నారెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

'స్వీప్' వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాబోవు సాధారణ అసెంబ్లీ, లోక్‌సభ సభ (2024) ఎన్నికలలో భాగంగా ఓటు విలువను వివరించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్‌ను కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ వాల్‌పోస్టర్లను జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకులు, పోస్టాఫీస్‌లు, అన్ని ప్రభుత్వ రంగ సంస్థ ల అవగాహన కల్పించనున్నారు. కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా పంచాయతీ అధికారి జివి నారాయణ రెడ్డి, జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.లక్ష్మా నాయక్, పంచాయతీరాజ్ ఎస్ఇ కొండయ్య పాల్గొన్నారు.

ఆ భూములను

రిజిస్ట్రేషన్ ఎట్లా చేస్తారు.?

- రిజిస్ట్రేషన్లు రద్దు చేసి అక్రమార్కులను అరెస్టు చేయాలి
- వ్యకాస జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్



ధర్నా చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నేతలు, బాధితులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ తనఖాలో 2023 నవంబర్ వరకు ఉన్న దళితుల భూములను 2010లో ఎట్లా రిజిస్ట్రేషన్ చేశారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రశ్నించారు. పెద్ద చెర్లోపల్లి మండలం కోదండరామపురం మెట్లవారిపాలెం గ్రామాలకు చెందిన దళితుల భూములు అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 1994లో 22 దళిత కుటుంబాలకు 44 ఎకరాలను ప్రభుత్వం ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకంలో కొనిచ్చారన్నారు. ఆ భూమి అభివద్ధికి 22 కుటుంబాల పట్టాలను ఎస్‌సి కార్పొరేషన్ తన స్వాధీనంలో ఉంచుకొని బ్యాంకులో తనఖా పెట్టి ఒక్కొక్క కుటుంబానికి రూ.8500 చొప్పున రుణాలు మంజూరు చేయించిందన్నారు. అప్పటినుంచి సాగు చేసుకుంటున్న దళితులను గ్రామంలో ఉన్న కొందరు అక్రమార్కులు, పెత్తందారులు కలిసి భూమి సాగుకు సహాయపడతామనే పేరుతో సంతకాలు పెట్టించుకుని, మోసం చేసి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. 2023 నవంబర్లో దళితుల రుణాలను సంపూర్ణంగా ప్రభుత్వం మాఫీ చేసి భూమి తనఖాను రద్దుచేసి 22 దళిత కుటుంబాలకు 44 ఎకరాలను సంపూర్ణ భూ హక్కు పథకంలో పుస్తకాలు మంజూరు చేసిందన్నారు. తమకు అన్ని హక్కులు ఉన్నా, గ్రామ పెత్తందారులు ఆ భూములలోకి తమను రానీయకుండా అడ్డుకుంటున్నారన్నారు. తమకు న్యాయం చేయాలని దళితులు అధికారులు చుట్టూ తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అక్రమార్కులను భూముల నుండి తొలగించి, అర్హులైన 22 దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం మాట్లాడుతూ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన సంపూర్ణ భూహక్కు పత్రాలు సరైనవైతే ప్రభుత్వం వారికి అన్ని హక్కులు కల్పించాలని కోరారు. సరైనవి కాకపోతే ప్రభుత్వం దళితులకు ఎందుకు ఇచ్చిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ భూములన్ని వెలికితీస్తామని, అర్హులైన పేదలకు దక్కేవరకు ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ధర్నాకు అధ్యక్షత వహించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో దళితుల భూములు పెద్ద ఎత్తున ఆక్రమణలకు గురయ్యాయన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా విచారణ చేసి అక్రమార్కులను తొలగించాలని డిమాండ్ చేశారు. కోదండరామపురం మెట్లవారిపాలెం గ్రామాలకు చెందిన దళితులు ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకంలో ఇచ్చిన భూములపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అక్రమార్కుల దౌర్జన్యంతో వారి భూములోకి వెళ్లలేకపోతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే దళితులపై పెట్టిన కేసులు తొలగించి, దళితుల భూములు ఆక్రమించిన అక్రమార్కులపై ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ యాక్ట్‌లో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, దళిత భూపోరాట కమిటీ నాయకులు ఎర్రగుంట్ల బాలయ్య, నారాయణ, వై. చిన్న బాలయ్య, యస్ ఆదాం, మార్కండేయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలను సోమవారం సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున సోమవారం ప్రారంభించారు. తొలుత నాగులుప్పలపాడులో రూ.2 కోట్లతో నిర్మించిన హైస్కూల్ తరగతి గదులను సర్పంచ్ మందా హెప్సీరాణీ, ఎంపిటిసి మారెళ్ళ రాజ్యలక్ష్మితో కలిసి ప్రారంబించారు. ఈదుమూడిలో సచివాలయ భవనం, రైతుభరోసా హెల్త్‌క్లినిక్ భవనాలను ప్రారంభించారు. తదుపరి మాదిగ కార్పోరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కొమ్మూరి కనకారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, పి.పరంధామిరెడ్డి, పి.శ్రీమన్నారాయణ, త్రినాథ్‌రెడ్డి, ఎంపిడిఒ మహాలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



హైస్కూల్ తరగతి గదులను ప్రారంభిస్తున్న మంత్రి నాగార్జున

టిక్కెట్ ఎవరికి ఇచ్చినా గెలిపించాలి

టిడిపి దర్శి ఇన్‌ఛార్జి గోరంట్ల

ప్రజాశక్తి-దర్శి

టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోరంట్ల రవికుమార్ తాళ్లూరు మండల పరిధిలోని గుంటిగంగమ్మ ఆలయాన్ని తన సతీమణి కవితతో కలిసి సోమవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అధికారంలోకి తప్పక వస్తుందని అన్నారు. దర్శి నియోజకవర్గంలో ఎవరికి టికెట్ ఇచ్చినా అందరం కలిసి కట్టుగా పని చేసే అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం మల్కాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ముఖ్య నాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వేణుబాబు, జిల్లా నాయకుడు శాగం కొండారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బొడ్డు అన్నమారెడ్డి, గొంది వెలుగొండరెడ్డి, ఆర్.వెంకట్రావు, శ్రీనివాసరెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న గోరంట్ల రవికుమార్


రంజాన్ ప్రార్దనలకు ముస్తాబు చేసిన మసీదు

నేటి నుండి రంజాన్ ఉపవాస దీక్షలు

ప్రజాశక్తి - బాపట్ల

ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ పండుగ ఉపవాస దీక్షలు ఈనెల 12నుండి ప్రారంభం కానున్నాయి. అంజుమన్ ఏ ఇస్లామియా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో అన్ని మసీదులు ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబయ్యాయి. నెలరోజులపాటు ఈ దీక్షలను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో పాటిస్తారు. నెలవంక దర్శనంతో దీక్షలు చేపట్టి తిరిగి నెలవంక దర్శనంతో దీక్షను విరమిస్తారు. నెలరోజుల ఉపవాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. రంజాన్ నెలలో ఉపవాసాలు ఉండేవారికి సమాజ సేవ పట్ల అంకితభావం, నిరుపేదల పట్ల సేవ చేయాలనే సంకల్పం, సన్మార్గంలో నడిచే ఒక అద్భుత అవకాశం ఈ ఉపవాసాల దీక్షల వల్ల కలుగుతుందని చెబుతారు. పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల ప్రారంభ సందర్భంగా బాపట్లలోని వివిధ మసీదులు విద్యుత్ దీపాలతో అలంకరించి అందంగా ముస్తాబుచేశారు.


నూతన పాలకవర్గంతో ప్రమాణం చేయిస్తున్న అధికారులు

ఆలయ పాలకవర్గం ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ పాలకవర్గం సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి యడం బాలాజీ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్‌గా నియమితులైన రావువారి వెంకట శివప్రసాద్‌చే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పూజల్లో చేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ వేణుగోపాల్, ఈఒ వెంకటరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కటారి అప్పారావు, లంక శివ, తులసి శివ నాగేశ్వరరావు, ఒగ్గిశెట్టి ప్రసాదు, మహారెడ్డి, రాము, కోట శ్రీనివాసరావు, యద్దనపూడి హరిప్రసాద్, పేర్ని హరి, బగిశెట్టి గోవిందరాజులు పాల్గొన్నారు.

కనపర్తి కిషోర్‌కు పిహెచ్‌డి

ప్రజాశక్తి - ఎఎన్‌యు


కనపర్తి కిషోర్

రేపల్లె ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో అధ్యాప కునిగా పని చేస్తున్న కనపర్తి కిషోర్‌కు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పిహెచ్‌డి పట్టాను ప్రదానం చేసింది. మేథమెటిక్స్ విభాగంలో 'స్ట్రక్చర్ అండ్ ద థీయరీ ఆఫ్ ఫజ్జీ ఐడియల్స్ ఆఫ్ పార్షియల్ ఆర్డర్డ్ టెర్నరీ గామ సెమీగ్రూప్స్' అంశంపై పరిశోధనకు గాను పిహెచ్‌డిని ప్రదానం చేసినట్లు రీసర్చ్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి కిరణ్మయి తెలిపారు. గైడ్‌గా డాక్టర్ ఎ గంగాధరరావు వ్యవహరించారు. గుంటూరు రూరల్ మండలం బుడంపాడుకు చెందిన ఆయనకు పిహెచ్‌డి రావడంపై మేథమెటిక్స్ విభాగం ప్రొఫెసర్లు, కుటుంబీ కులతోపాటు బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - అద్దంకి

పవిత్ర రంజాన్ మాసం ఆరంభం సందర్భంగా ఉపవాస దీక్షలకు ఉపక్రమించిన ముస్లిం సోదరులకు ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో చేపట్టిన ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన, ధార్మిక కార్యక్రమాలు విజయవంతం కావాలని పేర్కొన్నారు. భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని కోరారు.

మతతత్వ పార్టీల నుంచి దేశాన్ని కాపాడుకోవాలి

మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మతతత్వ పార్టీల నుండి దేశాన్ని కాపాడుకోవడానికి కాంగ్రెస్‌ను తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జేడీ శీలం అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పేరం ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానికంగా సోమవారం ఏర్పాటు చేసిన పర్చూరు నియోజక వర్గ కాంగ్రెస్ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసిన ఘనత అప్పటి సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని అన్నారు. ఉద్యోగులకు మొదటి తారీకునే జీతాలు అందజేస్తే నేడు అధికార వైసిపి 15 తేదీకి కూడా ఉద్యోగులకు జీతాలు ఇచ్చే



సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం

పరిస్థితిలో లేకపోవడం దారుణమని అన్నారు. అధికారం కోసమే మతతత్వ బిజెపితో టిడిపి, జనసేన పొత్తు పెట్టుకున్నాయని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి విధానాలతో దగాపడ్డ మైనారిటీ సోదరుల గురించి, దళితుల మీద దాడులు, హత్యాకాండలు జరిగినప్పుడు, మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన రాక్షస అకృత్యాలపై ప్రధానమంత్రి మోడీ కనీసం స్పందించకపోవడం దారుణమని అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆశయాలను అమలు చేయడానికి కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ, వైఎస్ షర్మిలను రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమించారని అన్నారు. షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. ఎంఐఎంకు చెందిన నాయకులు, కార్యకర్తలు జేడీ శీలం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా షేక్ మౌలాలిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పర్చూరు ఇంచార్జి తోట శివనాగేశ్వరరావు, ముస్లీమ్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు పఠాన్ రాజేష్, రైతు సంఘం నాయకులు ఎనికపాటి రాంబాబు, షేక్ సనావుల్లా, ముక్తుమ్ బాషా, ఉస్మాని గని పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై విమర్శలు అర్థరహితం

ప్రజాశక్తి - చీరాల

కాంగ్రెస్‌పై సిఎం వైఎస్ జగన్ విమర్శలు చేయడం అర్ధరహితమని కాంగ్రెస్ నాయకులు నీలం శ్యామ్యేల్ మోజెస్ పేర్కొన్నారు. స్థానిక ముంతావారి సెంటర్లోని శ్రీనివాస అకాడమీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపీ నిన్నటి సిద్ధం సభలో సిఎం వైఎస్ జగన్ కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఆంధ్ర ప్రజలకు అన్యాయం చేసిన వారు, నోట కంటే తక్కువ ఓట్లు వచ్చినవాళ్ళు, సైన్యం లేని సైన్యాధిపతులని విమర్శచేశారని గుర్తు చేశారు. రాష్ట్ర విభజనలు అనేక రాష్ట్రాల్లో జరిగినాయని అన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక, భౌగోళిక పరిస్థితులను బట్టి జరిగినవే తప్ప ప్రత్యేకంగా అన్యాయం చేయాలని ఏ పార్టీ కోరుకోదని అన్నారు. దాని వలన కాంగ్రెస్ తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. కాంగ్రెస్‌కు సాంప్రదాయకంగా వస్తున్న దళిత, క్రైస్తవ, మైనార్టీ, బిసి ఓట్లు కోలిపోయిందని అన్నారు. అది మీకు బదిలీ అయిందని గుర్తు చేశారు. మీరు ఐదేళ్లల్లో చేసిన నిర్వాకం వలన మరల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు కాంగ్రెస్ వైపు ఎదురు చూస్తున్నారని అన్నారు. రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ ఆస్థి అని అన్నారు. రాజశేఖరరెడ్డి పేరు, కాంగ్రెస్ పేరు వైసిపిలో ఎందుకు పెట్టుకున్నారని ప్రశ్నించారు. వైసిపి ఈ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని సిఎంపై ఆరోపణలు చేశారు. స్పెషల్ కేటగిరి స్టేటస్ తుంగలో తొక్కారని, సిపిఎస్ రద్దు చేస్తానన్న హామీ ప్రకారం రద్దు చేశారా? అని


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న నీలం శ్యామ్

ప్రశ్నించారు. 2019లో పూర్తి మధ్య నిషేధం చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి, రద్దు చేస్తేనే 2024 ఎన్నికల్లో పాల్గొంటానని చెప్పిన జగన్ చేశారని ప్రశ్నించారు. ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న హామీ ఏమైందని అన్నారు. నిరుద్యోగ యువతను మోసం చేసినట్లు కాదా? అన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాలకి పేదలకి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తానని ఇచ్చారా? మణిపూర్లో మారణకాండ జరిగితే దానిపై ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వానికి మీరు మద్దతు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. ఇవన్నీ ప్రజలకి చెప్పి చైతన్య వంతులు చేసి కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తామని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలిమ్ బాబు, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కర్రెద్దుల సురేష్, ఎస్‌సి సెల్ జనరల్ సెక్రటరీ మంకెన మణి బాబు, కాంగ్రెస్ మండల యర్రాకుల శ్రీనివాస్ యాదవ్, దేవరకొండ శ్రీను, దామర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.


పోషకాహార ప్రాధాన్యత వివరిస్తున్న ఎసిడిపిఒ సుచిత్ర

ఘనంగా పోషణ పక్వాడా

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని దేశాయిపేట ఐసిడిఎస్ సెక్టార్‌లోని జీవరక్ష నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడీపీఓ సుచిత్ర మాట్లాడుతూ పోషక ఆహారం తీసుకుని మహిళలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని అన్నారు. అందులో బాగంగా తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. రాగి, జొన్న, సజ్జ పిండులతో దోశలు, బూరెలు, రొట్టెలు తయారుచేసే విధానాన్ని చేసి చూపించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పోషకాహారం ప్రాధాన్యతపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్ లీలావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎన్ పూర్ణిమ, ఎం పద్మ, బి వరలక్ష్మి, టి లక్ష్మి సుజాత, డి శారద, జి నాగ లక్ష్మీ పాల్గొన్నారు. వేటపాలెం సెక్టర్లోని చేగుడు మాలపల్లిలోని అంగనవాడి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ సజ్జ పుష్పవల్లి, అంగన్‌వాడీ కార్యకర్తలు శిరీష, ప్రసన్న, రత్న కుమారి, జ్యోతి, కాశమ్మ, కృష్ణ, తులసి పాల్గొన్నారు.

విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రభుత్వ పాఠశాలలకు గుర్తింపు తీసుకురావాలని ఎంఇఒ టి నవీన్ కుమార్, పులి లాజర్ కోరారు. 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గుల్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు హాల్ టికెట్లు సోమవారం అందజేశారు. పాఠశాల నుండి 166మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. గణిత ఉపాధ్యాయులు రాంబాబు విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు ఉచితంగా అందజేశారు. ఎంఈఓలు మాట్లాడుతూ పాఠశాల్లో బోధన బాగా మెరుగుపడుతుందని అన్నారు. విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు అయ్యే విధంగా కృషి


హాల్ టికెట్లు అందచేస్తున్న ఎంఈఓ నవీన్ కుమార్, లాజర్

చేయాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మంచాల విజయ్ కిషోర్ బాబు, హెచ్‌ఎం కవిత పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో ఆనందబాబు

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - వేమూరు

అమృతలూరు మండలం కూచిపూడిలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు 2024ఎన్నికల ప్రచారాన్ని సోమవారం చేపట్టారు. గ్రామంలోని గడియారం స్థంభం సెంటర్ నుండి పురవీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా వేమూరు నుండి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడాలని కోరారు. కనుమరుగవుతున్న అభివృద్ధిని తిరిగి పొందేందుకు మరోసా చంద్రబాబును సిఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. ఈపాటికే టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టో ప్రజలకు చేరువ చేసినట్లు తెలిపారు. ఆ మేనిఫెస్టో ద్వారా ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు చేస్తున్న అవినీతి, అరాచకాలకు ప్రజలు విసుగు చెంది ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన వేమూరు ఇన్‌ఛార్జి ఉసా రాజేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

యానాది కాలనీకి స్మశానానికి స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి - బాపట్ల

మండలంలోని మూలపాలెం పంచాయతీ పరిధిలోని గాదె వెంకటరెడ్డి ఎస్టీ కాలనీలో స్మశానానికి శాశ్వత స్థలం కేటాయించాలని కోరుతూ దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ రామలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం స్పందనలో కలెక్టరుకు పిర్యాదు చేశారు. అర్జీ అందజేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ యానాది కాలనీ వాసులకు స్మశాన వాటికకు స్థలం లేకపోవడంతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాలనీ వాసుల్లో ఎవరైనా మరణిస్తే కాల్వ కట్టలపై పొలం గట్ల పైనే ఖననం చేయాల్సి వస్తోందని అన్నారు. అధికారులు స్పందించి స్మశానానికి శాశ్వత స్థలం కేటాయించాలని


కలెక్టర్ కార్యాలయం వద్ద గిరిజన కాలనీవాసులు

కోరారు. కార్యక్రమంలో ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు గుదే రాజారావు, అభి, అఖిల భారత దళిత గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య పాల్గొన్నారు.

సిద్ధం సభ అంతా గ్రాఫిక్స్ మాయాజాలం

ఎంఎల్ఏ ఏలూరి సాంబశివరావు ఆరోపణలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మేదరమెట్లలో సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అట్టహాసంగా నిర్వహించిన సిద్ధం సభ అంతా గ్రాఫిక్స్ మాయాజాలమని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. సైకో జగన్‌ను సాగనంపడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగన్ మళ్లీ అధికారం లోకి రావాలని అడ్డదారులు తొక్కుతున్నారని మండిపడ్డా రు. రూ.కోట్లు ఖర్చు పెట్టి నిర్వహిస్తున్న సభలకు జనం రావట్లేదనే గ్రాఫిక్స్‌ను నమ్ముకున్నారని ఆరోపించారు. సిద్ధం సభకు మీడియాకు అనుమతి లేదంటూ పోలీస్ అధి కారులతో నోటీసులు ఇచ్చారని అన్నారు. గ్రాఫిక్స్ బాగోతం బయటపడుతుందనే భయంతోనే మీడియాను రానివ్వ లేదన అన్నారు. మద్యం, పలావు పొట్లాలు చూపి జనం మేపు పొందలేరని అన్నారు. సిద్ధం సభల పేరిట సామా న్యులపై సీఎం జగన్ యుద్ధం ప్రకటించారని అన్నారు. సభకు రాకపోతే ప్రభుత్వ పథకాలు తొలగిస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో అమలు కానీ హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండానే నేడు హామీలు చేసినట్లు జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. 85శాతం హామీలు వదిలేసి మాట తప్పి మడం తిప్పారని అన్నారు. సంక్షేమానికి బడ్జెట్లో జగన్ 15శాతం ఖర్చు చేయగా చంద్రబాబు 19శాతం ఖర్చు చేశారని వివరించారు. బాబాయిని గొడ్డలివేటుతో నరికించిన పాపంతో పులివెందుల్లో ఎలా గెలుస్తావో చూసుకోవాలని అన్నారు. జగన్ కల రూ.10 లక్షల కోట్ల దోపిడి అన్నారు. జిల్లాకొక సొంత ప్యాలెస్ నిర్మాణమేనని ఆరోపించారు.



ఎంఎల్ఏ ఏలూరి సాంబశివరావు

తన మోసాల్ని టీడీపీకి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ నైజం అన్నా రు. మద్య నిషేధం చేశాకే ఓటు అడుగు తానన్న జగన్ హామీ అమలు చేయని జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. నాసిరకం మద్యం పోసి 35లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశాడని అన్నారు. కిడ్నీ, లివర్ చెడిపోయి 30వేల మంది ప్రాణాలు పోయాయని అన్నారు. 3లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి మాట తప్పాడని అన్నారు. అధికారంలోకి వచ్చిన వారంలో సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పి మాట తప్పాడని అన్నారు. అంగన్‌వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా రూ.వెయ్యి పెంచుతానని హామీ ఇచ్చి మోసం చేశారని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచనన్న హామీకి విరుద్ధంగా 9సార్లు పెంచి రూ.64వేల కోట్ల కరెంటు చార్జీల భారం ప్రజలపై మోపి ప్రజలకు షాక్ ఇచ్చారని అన్నారు. ఇసుక సరఫరాపై మాట తప్పి ఉచిత ఇసుకను రద్దు చేసి రూ.50వేల కోట్ల కుంభకోణం చేశాడని అన్నారు. 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి పోగొట్టాడని అన్నారు. ఇద్దరు బిడ్డలకు అమ్మ ఒడి హామీ ఇచ్చి అమ్మ ఒడికి రూ.13వేలే ఇచ్చి నాన్న బుడ్డిలో లక్ష కొట్టేస్తున్నాడని అన్నారు. చంద్రబాబు 16లక్షల మందికి ఫీజు రీఎంబర్స్ మెంట్ ఇస్తే జగన్ 9లక్షల మందికి కుదించి 7లక్షల మంది విద్యార్థులను చదువులకు దూరం చేశారని అన్నారు. రైతు భరోసాకు రూ. 12,500 హామీపై మాట తప్పాడని అన్నారు. రాష్ట్ర నిధుల నుండి రూ.7,500 మాత్రమే ఇస్తున్నాడని అన్నారు. కేంద్రం ఇచ్చే రూ.6వేలు తానే ఇచ్చినట్లుగా అబద్ధాలు చెబుతున్నాడని అన్నారు. ఇది రైతులను మోసం చేయడం కాదని ప్రశ్నించారు. ఒక్కో రైతుకు రూ.లక్ష లబ్ధి చేకూర్చిన రైతు రుణమాఫీని రద్దు చేసి రైతులను అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు. పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గిస్తానని మాయ మాటలు చెప్పి దేశంలో అధిక రేట్లతో ప్రజలపై భారం వేశారని అన్నారు. 25లక్షల పక్కా ఇళ్లు ఉచితంగా ఇస్తానని పేదలను అప్పుల పాలు చేశాడని అన్నారు. సెంటు పట్టా పేరుతో రూ.7వేల కోట్లు కుంభకోణం చేశాడని అన్నారు. ఇలా 85శాతం హామీలు అమలు చేయకుండా మాట తప్పాడని ఆరోపించారు. 99శాతం హామీలు అమలు చేశానని పచ్చి అబద్ధాలు చెబుతున్నాడని అన్నారు. పంచాయతీలు, మున్సిపాల్టీలకు కేంద్రం పంపిన రూ.12వేల కోట్ల నిధులను జగన్ దారి మళ్లించి స్థానిక సంస్థల్ని నాశనం చేశాడని మండిపడ్డారు. ప్రజల్ని మోసం చేయడానికి, మాయ చేయడానికి మేదరమెట్లకు 6జిల్లాల్లోని 50నియోజకవర్గాల నుండి ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో రూ.వంద కోట్లు ఖర్చు చేసి జనాన్ని తరలించే ప్రయత్నం చేశారని, అయినా సభ వెలవెల బోయిందని అన్నారు. అందుకే మీడియాపై ఆంక్షలు పెట్టారని అన్నారు. జగన్ ది వాపే కాని బలం కాదనేది నిన్నటి సిద్ధం సభతో తేలిపోయిందని పేర్కొన్నారు.



టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవి

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండలంలోని పుట్టావారిపాలెం గ్రామం సమీపంలోని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ అతిథి గృహంలో కొప్పరం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి షేక్ మస్తాన్ వలి (బోడా) మరో 30కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో సోమవారం చేరారు. రవికుమార్ వారికి పసుపు కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మద్యం నిషేధం చేశాకే ఓటు అడుగుతానన్న జగన్ మాట తప్పి మడమతిప్పాడని అన్నారు. ఓటు అడిగే హక్కు జగన్ కోల్పోయాడని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి అట్లా చిన్నవెంకటరెడ్డి, చేవూరి వాసురెడ్డి, ముల్లా సుభాని, సయ్యద్ సుభాని, అల్లిసా పాల్గొన్నారు.

రంజాన్ పవిత్ర మాసం ప్రారంభం

నేటి నుంచి ముస్లిముల ఉపవాస దీక్షలు

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

మానవ జీవితంలో వెలుగు నింపి ప్రేమ మూర్తిగా మారేందుకు దోహదపడే రంజాన్ పండుగ. ఇది ఎంతో శు భప్రదమైంది. ఇస్లాం కాలమాన ప్రకారం రంజాన్ నెల వంక సోమవారం రాత్రి కనిపించడంతో ఈపవిత్ర మాసం ఆరంభమైంది. ఈ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలను పాటిస్తారు. అధిక సమయం దైవారాధనలో గడు పుతారు. నీ సంపదతో నీవు మాత్రమే సుఖ సంతోషాలతో గడిపేస్తే సరిపోదు. కష్టాల్లో, బాధల్లో ఆర్తులకు సాయపడి కన్నీంటిని తుడిచి వెలుగు నింపినప్పుడే జీవితానికి సార్థకత లభిస్తుందని ఇస్లాంమత ప్రవక్త హజరత్ మొహమ్మద్ (సొల్లెల్లాహి అలైహి సొల్లం) ప్రభోదించారు. ప్రతి మహమ్మ దీయుడు మూల సూత్రాలను విశ్వాసంతో ఆచరించాలని మొహమ్మద్ ప్రవక్త ఆదేశించారు. అల్లాహ్ ఆయన పంపిన దూతను హృదయ పూర్వకంగా విశ్వసించాలి. ప్రతి రోజు అయిదు సార్లు నమాజ్ ప్రార్ధన చేయాలి. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించాలి. పేదలకు దాన ధర్మాలు చేయాలి. మక్కా యాత్ర (హజ్) చేయాలి. ప్రతి ఒక్కరూ 20 రకాత్‌ల తరావీహ్ నమాజ్‌లో ఖురాన్ పూర్తిగా వినేందుకు ప్రయత్నించాలి.

ఖురాన్ అవతరించిన మాసం..

మహమ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. షరీఫ్ రంజాన్ మాసంలోనే ఆవిర్భవించడంతో ఈ నెలకు అతి పవిత్రమైనదిగా భావిస్తారు. 144 అధ్యాయాలు, 6232 వచనాలున్న ఖురానే షరీఫ్ గ్రంథంలో ప్రపంచ మానవాళి సమాజిక, సంస్కృతిక, ధార్మిక, నైతిక జీవన రంగాలను నిర్దేశించారు.

ఈదుల్ ఫితర్ : రంజాన్ పండుగ అసలు పేరు ఈదుల్ ఫితర్. ఈ పండుగనే ఉపవాసాల పండుగ, సేమియాల పండుగ, దాన ధర్మాల పండుగ అనికూడా గ్రామీణ ప్రాంతాల్లో పిలుస్తారు. ఇస్లాం కాలమాన ప్రకారం రంజాన్ అన్నది సంవత్సరంలో తొమ్మిదో నెల అరబిక్ బాషలో "రంజ్ అంటే కాలుతూ జ్వలించటం" అని అర్థం.

రోజంతా ఉపవాస దీక్షలు : రంజాన్ మాసంలో మేకువ జామునే ఆహారాన్ని భుజించి పగటి పూట ఉపవాస దీక్ష కొనసాగిస్తారు. దీన్నే సహరీ అంటారు. కనీసం మంచి నీటిని కూడా సేవించరు. ఉమ్మిని కూడా మింగటం నిషేధం.

పవిత్రతో సమాజ్ ప్రార్ధనలు : ఈ మాసంలో తెల్లవారు జామున దీక్ష ప్రారంభించే సమయంలో ఫజర్ నమాజ్, మధ్యాహ్న సమయంలో జోహర్ నమాజ్, సాయంకాల సమయంలో అసర్ సమాజ్, దీక్ష విరమించే సమయంలో మగ్‌రీబ్ నమాజ్‌లు జరుపుతారు.

షబ్-ఎ-ఖదర్ : రంజాన్ నెలలోని 27వ రాత్రిని షబ్- ఎ- ఖదర్ అంటారు. ఏడాది పొడవునా చేసిన పాప పుణ్యాల పై ఆ రోజు రాత్రి భగవంతుడి తీర్పు వెలువడుతుందన్న విశ్వాసంతో షబ్-ఎ-ఖదర్ రాత్రంతా ముస్లింలు దైవ చింతలోనే జాగారం చేస్తారు.

ఫిత్రా దానం : రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ముస్లిం పేదలకు, ఫకీర్లకు విధిగా ఫిత్రా దానం చేస్తారు. మత పెద్దలు నిర్ణయం ప్రకటించిన ధనాన్ని కుటుంబ పెద్ద, అతడి కుటుంబంలోని ప్రతి సభ్యుడి పేరిట ఫిత్రాను దానం చేయాలి. అందువల్లే గ్రామీణ ప్రాంతాల్లో ఈ పండుగను దాన ధర్మాల పండుగ అనికూడా పిలుస్తారు.

ఈదుల్ ఫితర్ ప్రార్ధనలు : నెల పొడవునా ఉపవాస దీక్ష కొనసాగించిన దరిమిలా మాసాంతంలో నెలవంకను దర్శించుకున్న మరుసటి రోజే రంజాన్ పండుగను జరుపు కుంటారు. ఈ సందర్భంగా ఈద్గా, మైదానాల్లో, మసీదుల్లో జరుపుకునే నమాజ్ ప్రార్ధనలనే ఈదుల్ ఫితర్ ప్రార్ధనలు అంటారు. నమాజ్ ప్రార్ధనలు ముగిసిన దరిమిలా పేద, ధనిక, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా పరస్పర ఆలింగ నం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకుంటారు.

ఆకలి బాధ, బాధ్యతను గుర్తు చేస్తోంది

షేక్ జానీబాషా, బీరువాల కంపెనీ,యర్రగొండపాలెం

ఉపవాస దీక్షలతో కలిగే ఆకలి బాధ సమాజంపై మన బాధ్యతను గుర్తు చేస్తోంది. మానవుల హక్కులను సంస్కరించుకొని ఉన్నత జీవితాన్ని గడిపేందుకు సమాజం లోని పేదలకు అండగా ఉండే విధంగా నడుచుకునేందుకు అల్లా రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను నిర్దేశించారు.

జీవన విధాన శిక్షణ..

పఠాన్ ఖాసింఖాన్, జమాత్ సభ్యులు, యర్రగొండపాలెం

ఉపవాసం సంధర్భంగా శరీరాన్ని, మనస్సును పవిత్రంగా ఉంచుకొని ఉదయం సూర్యోదయం లోపల, సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత మాత్రమే ఆహారా న్ని తీసుకోవడం ప్రధాన విషయం.

ఎలా నడుచుకోవాలో ఉపదేశిస్తాయి

మౌలానా హిదాయతుల్లా, ముస్లిం మత పెద్ద, యర్రగొండపాలెం

మానవులు ఏ విధంగా నడుచుకోవాలి. ఏ విధంగా జీవితాన్ని కొనసాగించాలి. దైవం పట్ల, సమాజం పట్ల ఎటువంటి బాధ్యతలను నిర్వర్తించాలనే అంశాలను రంజాన్ మాసం బోధిస్తుంది. తోటి మానవులు సుఖంగా ఉండేందుకు ఏ విధంగా నడుచుకోవాలో రంజాన్ నియమాలు సూచిస్తాయి.



ఇళ్ల పట్టాల పంపిణీలో వరికూటి అశోక్ బాబు

పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండలం ఈపూరు గ్రామంలో పేదలకు ఇళ్ల పట్టాలను వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో నూతన గ్రామాలను ఏర్పాటు చేశారని కొని యాడారు. నిరుపేదలకు నివేశన స్థలాలతో పాటు గృహా లను కూడా నిర్మించి ఇవ్వటం అభినందనీయమని అన్నా రు. పేదల పక్షపాతి ప్రభుత్వంగా ఉన్న వైసిపిని మరో సారి గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కొనసాగటానికి సిఎంగా జగన్మోహన్‌రెడ్డి ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పెరికల పద్మారావు, ఎఎంసి చైర్మన్ ఉప్పు శిరీష ,అశోక్ బాబు సతీమణి లక్ష్మీ పాల్గొన్నారు.



అల్పాహారం అందిస్తున్న రెడ్ క్రాస్ సభ్యులు

అర్జీదారులకు అల్పాహారం

ప్రజాశక్తి బాపట్ల

స్థానిక కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో పిర్యాదులు చేసేందుకు వచ్చిన అర్జీదారులకు రెడ్ క్రాస్ సౌజన్యంతో వినుకొండ సత్యం బాబు, మోహన శ్రీనివాస్ సహకారంతో సోమవారం అల్పాహారం ఏర్పాటు చేశారు. వివిధ సమస్యలపై దూర ప్రాంతాల నుండి కలెక్టరేట్‌కు వచ్చే పేదలకు ఆహారం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో డివి రమణబాబు, రామ సుబ్బారావు, సత్యనారాయణ రాజు, గోపీ కృష్ణ పాల్గొన్నారు.



పరీక్ష సామాగ్రి పంపిణీ చేస్తున్న రోటరీ సిబ్బంది

విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

మండలం అన్నంబొట్ల వారిపాలెం, ఉప్పుటూరు, అడుసుమల్లి ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి అట్టలు, పెన్నులు, జామెంటరీ బాక్సులు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా రోటరీ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ పరీక్షల్లో బాగా రాణించాలని కోరారు. మంచి విజయాలు సాధించాలని స్కూలుకు, తల్లి దండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. ఆర్థిక సహాయం అందజేసిన నర్రా వెంకటేశ్వరరావు, లక్ష్మీసుధ దంపతులకు స్కూలు యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, కోశాధికారి కోమటి ఆంజనేయులు, హెచ్ఎం ఎం వెంకటేశ్వర్లు, బి భారతి, జి వసుంధరదేవి పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న ఆనందబాబు

టీడీపీ కార్యకర్త జగదీష్ మృతి

ప్రజాశక్తి - వేమూరు

అమర్తలూరు మండలం పాంచాలవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తురిమెళ్ళ జగదీష్ (53) సోమవారం అనారోగ్యం తో మృతి చెందారు. ఆయన మృత దేహానికి టిడిపి వేమూరు అభ్యర్థి, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జగదీష్ కుటుంబానికి సానుభూతి తెలిపారు. జగదీష్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న డిఆర్ఒ శ్రీలత

స్పందన అర్జీలు

నిర్దిష్ట వ్యవధిలో పరిష్కరించండి

- అధికారులకు డిఆర్ఒ ఆదేశం
- డయల్ యువర్ కలెక్టర్‌కి విశేష స్పందన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్పందన అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోగా కచ్చితంగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శ్రీలత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో "స్పందన", "డయల్ యువర్ కలెక్టర్" కార్యక్రమంలో ప్రజల నుంచి ఆమె ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో 180 అర్జీలు వచ్చాయని, అర్జీలను పరిష్కరించడంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దష్టి పెట్టి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అర్జీలను పరిష్కరించలేకపోతే అందుకు ఉన్న కారణాలను వారికి స్పష్టంగా వివరించాలన్నారు. ఒకే సమస్యపై అర్జీదారులను పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిష్కారంకాని సమస్యలను ఉన్నతాధికారులకు పంపాలన్నారు. ప్రజలు సంతప్తి వ్యక్తం చేసేలా అర్జీలను పరిష్కరించాలని అధికారులకు ఆమె స్పష్టం చేశారు.

డయల్ యువర్ కలెక్టర్‌కి విశేష స్పందన

తొలుత డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్‌లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను డిఆర్ఒ ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఆమె మాట్లాడారు.

– పెద్దారవీడు మండలం, తోకపల్లి గ్రామం నుంచి కె. వెంకటేశ్వర్లు ఫోన్ చేసి తమ భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించాలని డిఆర్ఒను కోరారు. ఈ సమస్యను పరిష్కరించాలని పెద్దారవీడు మండల తహశీల్దార్‌ను ఆమె ఆదేశించారు.

– కంభం మండలం, తురిమెళ్ల గ్రామం నుండి కె. రామప్రసాద్ ఫోన్ చేసి తమ భూమిని సర్వే చేయించాలని డిఆర్ఒకు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని కంభం మండల తహశీల్దార్ ను డిఆర్ఒ ఆదేశించారు.

– కంభం మండలం, తురిమెళ్ల గ్రామం నుంచి ఎం. శ్రీకాంత్ ఫోన్ చేశారు. తాను కెనరా బ్యాంకు నుంచి రుణం తీసుకున్నానని, రుణం చెల్లించినా కూడా పెనాల్టీ వేశారని, న్యాయం చేయాలని కోరారు. ఈ సమస్యను పరిష్కరించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను డిఆర్ఒ ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, ఝాన్సీలక్ష్మి, లోకేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు జిల్లా కమిటీ డిమాండ్
- కలెక్టరేట్ వద్ద విద్యార్థుల ధర్నా



ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 1650 కోట్ల విద్యార్థుల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రకాశం జిల్లా విద్యార్థి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు కలెక్టరేట్ ముందు విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తానని చెప్పి నేడు అధికారం లోకి వచ్చిన తర్వాత మొత్తం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారన్నారు. విద్యా దీవెన, వసతి దీవెనలకు సవాలక్ష ఆంక్షలు పెట్టడంతో ఎక్కువ మంది విద్యార్థులు ఆ పథకాలకు దూరమవుతున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 1650 కోట్ల రూపాయలు ఫీజు బకాయిలు పెండింగ్ ఉన్నా వాటిని విడుదల చేయటంలో కాలయాపన చేస్తున్నారన్నారు. మరొకవైపు సంక్షేమ హాస్టళ్ళు సమస్యలతో కునారిల్లుతున్నాయన్నారు. మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ, ఆరు నెలల నుంచి పాత బకాయిలను విడుదల చేయలేదన్నారు. జీవో నెంబర్ 77 ద్వారా ప్రైవేట్ విద్యాసంస్థలలో పీజీ చదివే విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిలిపివేశారన్నారు. ఫలితంగా వేలాది మంది విద్యార్థులు పేజీ విద్యని మధ్యలో ఆపేశారన్నారు. ఇక ప్రకాశం జిల్లాకు తలమానికంగా ఉన్న ఆంధ్ర కేసరి యూనివర్సిటీ, ట్రిబుల్ ఐటీలకు సొంత భవనాలు ఏర్పాటు చేయకుండా, అక్కడ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించకుండా, నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. మరొకవైపు ప్రభుత్వం సిద్ధం సభలతో వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని లేదంటే రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి వీరాస్వామి, పిడిఎస్‌యు ఒంగోలు నగర అధ్యక్షులు వి.కోటి నాయకులు కె.శివ బాలాజీ, చరణ్, వెంకటేష్, చంద్ర పాల్గొన్నారు.

స్పందన అర్జీలను త్వరగా పరిష్కరించాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్పందనలో వచ్చే ప్రతి అర్జీలను నిర్దేశించిన గడువులోగా అధికారులు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాషా ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు వారి సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీల ద్వారా వినతి పత్రాలు సమర్పించారు. తన పరిధిలోని వాటికి ఆయన అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. మిగిలిన వాటిని పరిశీలించి, విచారించాలని జిల్లా అధికారులను ఆన్ లైన్ ద్వారా మండల స్థాయి అధికారులకు సూచించారు. సమగ్ర భూ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అధికారులు చిత్తశుద్ధితో ప్రజలకు సేవలు అందించి మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. స్పందన కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 85 మంది వారి సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఒ జి.రవీందర్ పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ఎన్నికల విధుల్లో అప్రమత్తత అవసరం

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు కీలక భూమిక పోషించాల్సి ఉంటుందని, ఆ దిశగా జిల్లాలోని ఆర్వోలు అందరూ పూర్తి అప్రమత్తతతో బాధ్యతలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి రంజిత్ భాష సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సి హెచ్ శ్రీధర్ తో కలిసి ఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే విడుదల అవుతుందని, నోటిఫికేషన్ వెలువడిన తరువాత రిటర్నింగ్ అధికారులు నేరుగా ఎన్నికల సంఘానికి అనుసంధానమై ఉంటారనే విషయం గుర్తెరగాలన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి పని చేయాలన్నారు. నామినేషన్ దశ నుండి కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అన్ని దశల్లో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి విషయంలో చెక్ లిస్ట్ తయారుచేసుకుని, అందుకనుగుణంగా బాధ్యతలు నిర్వర్తిస్తే, పొరపాట్లకు ఆస్కారం ఉండదన్నారు. ప్రతిరోజు సంబంధిత నివేదికలను తయారు చేయడంలో అలసత్వం పనికిరాదని, ఆయా నివేదికలనుఎన్నికల సంఘానికి నివేదించడం తప్పనిసరన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సి హెచ్ సత్తిబాబు, అందరూ ఆర్వోలు పాల్గొన్నారు.

మహిళలను లక్షాధికారులు చేయటమే

'లఖ్‌పతి దీదీ' లక్ష్యం: కలెక్టర్

లబ్ధిదారులకు చెక్కులు అందజేత



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్వయం సహాయక సంఘాలలోని మహిళలను లక్షాధికారులుగా చేయడమే లక్ష్యంగా "లఖ్‌పతి దీదీ" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. అన్ని జిల్లాలలోని స్వయం సహాయక సంఘాల మహిళలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా నుంచి కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పాల్గొన్నారు. అనంతరం 1,375 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.118,21,00,000 లు, 14 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.20 లక్షల సి.ఐ.ఎఫ్. / వి.ఆర్.ఎఫ్. రుణాలను వీరు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలోని మహిళల కుటుంబాలకు సుస్థిరమైన జీవనోపాధి కల్పించి ఏడాదికి లక్ష రూపాయలకు పైగా వికర ఆదాయం వచ్చేలా చూడడానికి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. పిఎంఈజిపి, పిఎంఎఫ్ఎంఇ, బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, ఉన్నతి పథకాల ద్వారా వారికి అవసరమైన ఆర్థిక సహాయం చేస్తామన్నారు. ఇప్పటికే వ్యాపారం చేస్తున్న ఔత్సాహిక మహిళలకు ఈ విధమైన ఆర్థిక సహాయం చేయడం ద్వారా వారిని లక్షాధికారులుగా మారుస్తామన్నారు. విజయవంతంగా వ్యాపారంలో రాణిస్తున్న 20 మంది మహిళలకు ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ టి. వసుంధర, డి.పి.ఎం.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.